# BOARD OF INTERMEDIATE EDUCATION (TS)

## SENIOR INTER TELUGU

### MODEL PAPER

**TIME: 3 hours** **Max. Marks: 100**

సూచన: ప్రశ్నపత్రం ప్రకారం సమాధానాలు వరుసక్రమంలో రాయండి.

**I.** కింది పద్యాల్లో ఒకదానికి ప్రతిపదార్థ తాత్పర్యాలను రాయండి. **1 × 8 = 8**

**1.** డక్కెను రాజ్యమంచు నకటా! యిటు దమ్ముని భాగ మీక, నీ
వెక్కటి మ్రింగఁ జూచె: దది యెట్లుఱుగున్? విను, మీను లోలతన్
గ్రక్కున నామిషంబు చవి గాలము మ్రింగిన్ చాడ్పు సూవె యి;
ట్లుక్కివుఁడైన నీ కొడుకు నుల్లము నున్నట లాడఁగూడునే?

**2.** ధరణీపాలునకున్ ధనాధిపతికిన్ దారిద్ర్య సంతాపికిన్
సరసోల్లాసికి సత్యవాదికిని సత్సంతాన సంశోభికిన్
వరుసన్ గన్పడు నీ మహత్త్వము భళీ వర్ణింపంగా శక్తులె
వ్వరు నీ కెద్ది సమానమౌను ధరణీభాగంబునన్ శాంతిరో

**II.** కిందివాటిలో ఒక ప్రశ్నకు 20 పంక్తుల్లో సమాధానం రాయండి. **1 × 6 = 6**

1. విదురుడు ధృతరాష్ట్రుడికి చేసిన హితోపదేశాన్ని, కర్తవ్యోపదేశాన్ని వివరించండి.
2. రవ్వల పతాక కవితా సారాంశాన్ని తెలపండి.

**III.** కిందివాటిలో ఒక ప్రశ్నకు 20 పంక్తుల్లో సమాధానం రాయండి. **1 × 6 = 6**

1. హరిజనోద్యమం కోసం అరిగె రామస్వామి చేసిన కృషిని తెలపండి.
2. సినారె కవిత్వంలోని మానవతా భావాలను వివరించండి.

**IV.** కిందివాటిలో రెండు ప్రశ్నలకు 15 పంక్తుల్లో సమాధానాలు రాయండి. **2 × 4 = 8**

1. దుష్ట పంచాయతీ నాటిక ఇతివృత్తాన్ని వివరించండి.
2. చంద్రం పాత్రను వివరించండి.
3. అహింస గెలుపును చర్చించండి.
4. రామయ్య వ్యక్తిత్వాన్ని వర్ణించండి.

**V.** కిందివాటిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. **2 × 3 = 6**

1. నీ కొడుకు నుల్లము నున్నట లాడఁగూడునే?
2. సూర్యుడు నుదయించె నంబరమున
3. కులాలన్నీ మంచివే మనిషి మంచివాడైతే?
4. జలములు వీపునఁ జఱచు నంతంత

**VI.** కిందివాటిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. **2 × 3 = 6**

1. ఖర్చు కాకుండా కార్యమవుతుందా ఎక్కణ్ణయినా
2. రొండు కోడెలను ఇజ్జర మజ్జర ఓటే బాత్తున్రు

3. దేవుడు మన మొర ఆలకించాడు తండ్రి!

4. మా ఊరు వైకుంఠం కంటే గొప్పది

**VII. కిందివాటిలో రెండింటికి సంగ్రహ సమాధానాలు రాయండి. 2 × 2 = 4**

1. చేటుకాలం దాపురించినప్పుడు మనసు ఎలా ప్రవర్తిస్తుంది?
2. బెజ్జ మహాదేవి లింగమూర్తికి స్నానం చేయించిన తీరును తెలపండి.
3. హరిజనుల దీనస్థితిని వివరించండి.
4. కవి భారతదేశాన్ని దేనితో పోల్చాడు? ఎందుకు?

**VIII. కిందివాటిలో రెండింటికి సంగ్రహ సమాధానాలు రాయండి. 2 × 2 = 4**

1. ప్రకృతికి, సంస్కృతికి భేదాన్ని రాయండి.
2. రామస్వామి ఎలాంటి విషయాల మీద ఉపన్యాసాలు ఇచ్చేవాడు?
3. కవి కలానికున్న శక్తిని వర్ణించండి.
4. బీనాదాస్ గురించి తెలపండి.

**IX. కిందివాటిలో ఆరు ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానాలు రాయండి. 6 × 1 = 6**

1. సౌజన్యానికి నిధి ఎవరు?
2. తిక్కన బిరుదులేవి?
3. ఉదకం అంటే ఏమిటి?
4. భర్గుడు అంటే ఏమిటి?
5. నిజాం భూమి ఎవరి పద్యం?
6. కృషితో నాస్తి దుర్భిక్షం అంటే ఏమిటి?
7. శబరి మాత శతకాన్ని ఎవరు రంచించారు?
8. కవి నరజాతిని దేనితో పోల్చాడు?

**X. కిందివాటిలో ఆరు ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానాలు రాయండి. 6 × 1 = 6**

1. భాష ఏ సంస్కృతికి వచోరూపం
2. రామస్వామి ఆధ్యాత్మిక గురువు ఎవరు?
3. సి.నారాయణ రెడ్డికి ఎప్పుడు జ్ఞానపీఠ్ అవార్డు వచ్చింది?
4. విప్లవ మాత ఎవరు?
5. దీపాలి సంఘం చేసిన సేవ ఏమిటి?
6. కళ్ల కలకను తెలంగాణలో ఏమంటారు?
7. పుంటికూర అంటే ఏమిటి?
8. జాతీయ విద్యా దినోత్సవాన్ని ఏ రోజున నిర్వహిస్తారు?

**XI. కిందివాటిలో ఒకదానికి లక్షణాలు తెలిపి, ఉదాహరణతో వివరించండి. 1 × 6 = 6**

1. చంపకమాల 2. కందం 3. మత్తేభం

**XII.** **కిందివాటిలో ఆరు ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానాలు రాయండి.** **6 × 1 = 6**

1. చంపకమాలలోని యతిస్థానం ఏది?
2. యతి అంటే ఏమిటి?
3. కంద పద్యం ఆరో గణం ఏది?
4. ఇంద్రగణాలు ఎన్ని?
5. సీస పద్యానికి అనుబంధంగా ఏ పద్యాన్ని రాయాలి?
6. శార్దూలం ఏ జాతి పద్యం?
7. తేటగీతిలోని గణాలు ఏవి?
8. లఘువు అంటే ఏమిటి?

**XIII.** **కిందివాటిలో ఒకదానికి లక్షణాలు తెలిపి, ఉదాహరణతో వివరించండి.** **1 × 6 = 6**

1. వృత్యానుప్రాస 2. లాటానుప్రాస 3. అతిశయోక్తి

**XIV.** **కిందివాటిలో ఆరు ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానాలు రాయండి.** **6 × 1 = 6**

1. అలంకారాలు ఎన్ని? అవి ఏవి?
2. ఉపమేయం అంటే ఏమిటి?
3. శ్రీనాథ వర్ణిం జిహ్వా జిహ్వా ఏ అలంకారం?
4. ఒక వస్తువు ధర్మాన్ని ఉన్న దానికంటే ఎక్కువగా వర్ణిస్తే?
5. ఉత్ప్రేక్ష అంటే?
6. రూపకాలంకారానికి ఒక ఉదాహరణ రాయండి.
7. శబ్దాలంకారాలు ఎన్ని?
8. సమాన ధర్మం అంటే ఏమిటి?

**XV.** **కింది విషయాన్ని 1/3వ వంతు సంక్షిప్తీకరించండి.** **1 × 6 = 6**

విమోచనోద్యమంతో సంబంధమున్న జమీందారు 14 ఏళ్ల తన కూతురు ఉజ్వలను ఆయుధాలు చేరవేసే పనికి ఉపయోగించుకున్నాడు. ఉజ్వల తన మెట్రిక్యులేషన్ చదువు పూర్తి చేసుకున్న అనంతరం స్నేహితులను కలిసే నెపంతో విప్లవ సహచరులను చేరుకుంది. భవానీ భట్టాచార్య, రవి బెనర్జీ, మనోరంజన్‌లతో కలిసి డార్జిలింగ్ గవర్నర్‌ను రేసుకోర్టులో పేల్చివేసే వ్యూహాన్ని రూపొందించింది. తృటిలో ఆ గురి తప్పడంతో ఎంతో చాకచక్యంగా పారిపోయినప్పటికీ పట్టుపడి జైలుకు వెళ్లింది. విడుదలైన తర్వాత నేతాజీ సైన్య విభాగాన్ని నడపడంలో పాలు పంచుకుంది.

స్వాతంత్ర్యానంతర కాలంలో సమాజసేవ చేయడమే కాకుండా 'పాల్ నికేతన్' అనే సంస్థను నిర్వహించింది. 1948లో విప్లవకారుడు భూపేంద్ర రక్షిత కిషోర్‌ను వివాహం చేసుకుంది.

**XVI.** **అ) కింద పేర్కొన్న పదాల ఆధారంగా సంభాషణను రాయండి.** **1 × 5 = 5**

ఆదాయం - దరఖాస్తు - జతపరచు - తహశీల్దార్ - ఉపకారవేతనం

**ఆ) కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానాలు రాయండి.** **5 × 1 = 5**

1. అవ్యయం అంటే ఏమిటి?
2. నామవాచకానికి మరో పేరు?
3. విశేషం అంటే ఏమిటి?
4. రాముడు రామాయణం చదువుతున్నాడు. 'చదువుతున్నాడు' ఏ భాషాభాగం?
5. <u>మనం</u> భారతీయులం. గీత గీసిన పదం ఏ భాషాభాగం?